సాక్షి చిత్తూరు

గురువారం । 19 । అక్టోబర్ । 2023



ధనలక్ష్మీదేవి.. దీవించు తల్లీ

బోయకొండ గంగమ్మ అమ్మవారు ధనలక్ష్మిదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు.

- IIలో



సేవకు పట్టాభిషేకం

వినాయకస్వామివారి ఆలయాభివృద్ధికి, భక్తులకు ఆలయ చైర్మన్‌గా మోహన్‌రెడ్డికి అందించిన సేవలకు గుర్తింపు లభించింది.

- IIలో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	33	21
తిరుపతి	33	22
తిరుమల	30	18
గూడూరు	35	24
నగరి	34	22

న్యూస్‌రీల్

నేడు జగనన్న చేదోడు

చిత్తూరు కలెక్టరేట్ : జగనన్న చేదోడు నాలుగో విడత కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీన సీఎం రాష్ట్రస్థాయిలో ప్రారంభిస్తారని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 21–60 ఏళ్ల మధ్య వయసు కలిగి, షాపులు నిర్వహిస్తున్న రజకులు, నాయీబ్రాహ్మణులు, దర్జీ వృత్తిదారులకు జగనన్న చేదోడు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు ప్రభుత్వం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది నాలుగో విడతలో 8,662 మందికిగాను రూ.8.66 కోట్లను ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయి కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

జేఏసీ అధికార ప్రతినిధిగా ముఖేష్



ముఖేష్

చిత్తూరు కలెక్టరేట్ : ఏపీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్యచరణ సమితి జిల్లా అధికార ప్రతినిధిగా ముఖేష్‌ను నియమిస్తున్నట్లు ఆ సంఘం జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుమన్ బుధవారం వెల్లడించారు. రెండేళ్లపాటు జిల్లా అధికార ప్రతినిధిగా ఆయన కొనసాగు తారని తెలిపారు. ముఖేష్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంఘం బలోపేతానికి తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

పకడ్బందీగా పంట నమోదు



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖాధికారి

చిత్తూరు అగ్రికల్చర్: ఈ రబీలో రైతులు సాగు చేసే ప్రతి పంటకు ఈ– క్రాప్ నమోదు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగైన పంటల ఈ–క్రాప్ నమోదు జాబితాలను ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించామన్నారు. ఈ జాబితాల్లో తప్పులను సరిదిద్దేందుకు రైతులు సమర్పించిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. చిరుధాన్యాల నూర్పిడి యంత్రాలను ప్రభుత్వం రాయితీపై అందిస్తోందన్నారు. జిల్లాకు 50 యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి యూనిట్‌కు రూ.2 లక్షల వరకు రాయితీ కల్పించిందన్నారు. ఆసక్తి గల రైతులను గుర్తించి, సత్వరం దరఖాస్తు చేయించాలన్నారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లోని రైతులకు తెలియజేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

నయనానందకరం

గోవిందనామ స్మరణలు.. జీయ్యంగార్ల గోష్టి గానాలు.. భక్త బృందాల భజనలు.. మంగళవాయిద్యాలు.. కళారూప ప్రదర్శనల నడుమ ఉభయ దేవేరీ సమేతంగా మలయప్ప స్వామివారు వైభవోపేతంగా దర్శనమిచ్చారు. కల్పవృక్షం నీడలో రాజసంగా రాజమన్నార్ కటాక్షించారు. అష్టదిక్పాలకుల సేవలో సర్వభూపాల వాహనంపై సర్వాంతర్యామి కొలువుదీరి మాడవీధుల్లో విహరించారు. వైకుంఠనాథుని దివ్యమంగళరూపాన్ని వీక్షించి భక్తులు తన్మయత్వం చెందారు. నవరాత్రి బ్రహ్మోత్సవ వేళ శ్రీవారి అనుగ్రహం పొంది ధన్యులయ్యారు.





కల్పవృక్ష వాహనంపై దేవదేవేరులు



సర్వభూపాల వాహనంపై శ్రీవారు



- వైభవంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- కనులపండువగా కల్పవృక్ష వాహనసేవ
- సర్వభూపాల వాహనంపై ఊరేగిన మలయప్ప
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుమల : శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. నాలుగో రోజైన బుధవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో మలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సర్వభూపాల వాహనంపై గజేంద్ర మోక్షం అవతారంలో అభయమిచ్చారు. వాహన సేవల ముందు కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈఓ ఏవీ ధర్మారెడ్డి, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, టీటీడీ జేఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్ఓ నరసింహకిషోర్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



గోపికాకృష్ణుల వైభవాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు



ప్రమథగణాలతో పరమశివుని వేషధారుల విన్యాసం



గోపికా ప్రియవల్లభుని నృత్య భంగిమ



మహిళల భక్తిపారవశ్యం

జగనన్నకు మరోసారి పట్టం కడదాం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా



లబ్ధిదారుకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు రూరల్: ప్రజారంజక పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రెండోసారి ముఖ్యమంత్రిగా పట్టం కడదామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా పిలుపునిచ్చారు. బుధవారం పుత్తూరు మున్సిపాలిటీ ఒకటో వార్డు పల్లూరు సచివాలయ పరిధిలోని కట్టకింద రామకృష్ణాపురంలో గడప పడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అవ్వా పింఛన్ అందిందా? అక్కా చేయూత అందిందా? ఆసరా మీ కుటుంబాన్ని ఆదుకునిందా? అంటూ ప్రశ్నించారు. అందరూ అన్నీ అందుతున్నాయని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వచ్చిందని, త్వరలో వార్డుల్లోనూ వైద్య శిబిరాలు నిర్వహిస్తారని, అందరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా మరోసారి జగనన్నకు సీఎంగా అవకాశం ఇవ్వాలని, అందుకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా అన్ని అడిగారు. పలువురు మహిళలు తామూ సిద్ధమంటూ ముక్తకంఠంతో సమాధానం ఇచ్చారు. గత చంద్రబాబు పాలనలో సంక్షేమం ఊసే లేదని, అభివృద్ధి అటకెక్కిందన్నారు. నేడు జగనన్న మూడున్నరేళ్లలోనే అద్భుతాలు చేశారని, ఇందుకు దేశ ప్రధాని ప్రశంసలే నిదర్శనమన్నారు. మేనిఫెస్టోలోని హామీలను జగనన్న 99 శాతం నెరవేర్చి, సరికొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. ఇలాంటి సీఎం మనకు దొరకడం అదృష్టమని కొనియాడారు.

ప్రతి విద్యార్థికీ చైల్డ్ ఐడీ తప్పనిసరి



మాట్లాడుతున్న పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికీ చైల్డ్ ఇన్ఫో ఐడీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా సమగ్రశిక్ష శాఖ ఏపీసీ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం డీఈఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్) కసరత్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కసరత్తులో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(సీస్) నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వే పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వెల్లడించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 774 ప్రభుత్వ, 339 ప్రైవేట్ మొత్తం 1,113 పాఠశాలల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. 3,6,9 తరగతుల విద్యార్థులకు తెలుగు, గణితం సబ్జెక్టుల్లో అభ్యసన సామర్థ్యాల పరిశీలనకు పరీక్ష నిర్వహిస్తున్నారన్నారు. నవంబర్ 3వ తేదీన పరీక్ష నిర్వహణకు ఆయా మండలాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి నెలా ఎంఈఓలు తప్పనిసరిగా నిబంధనల మేరకు తనిఖీలు తప్పనిసరిగా చేయాలన్నారు. తనిఖీలు చేసిన అనంతరం నివేదికలను తప్పనిసరిగా జిల్లా కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గురుస్వామిరెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ అజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి





మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్రంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, కలెక్టర్ షణ్మోహన్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, సభకు హాజరైన జనం

- 16 మెడికల్ కాలేజీలు ఏర్పాటు
- విదేశీ విద్యకు ప్రాధాన్యం
- మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు: 'వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యరంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో నూతన మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు.' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పుంగనూరు ఏరియా ఆస్పత్రిని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్పతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నా రు. 30 ఏళ్లుగా పాలించిన ఒకే కుటుంబం పుంగనూరును అభివృద్ధి చేయలేదన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు పుంగనూరులో రెండు రిజర్వాయర్లు నిర్మించి, తాగు, సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. దీన్ని ఓర్చుకోలేని చంద్రబాబు అండ్ కో తప్పుడు కేసులు వేసి, ప నులు అడ్డుకున్నారన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమలు చేయలేదన్నారు. చంద్రబాబు ప్రస్తుతం మేనిఫెస్టోలో ఇంటికి ఒక బంగారు ముద్ద ఇస్తామని చెప్పినా నమ్మేస్థితిలో లేరని ఎద్దేవా చేశారు.

ఎక్కడివారికైనా ఇక్కడే వైద్యం

ఎక్కడివారికి ఏ జబ్బు చేసినా ఇక్కడికి వచ్చి వైద్యం చేసుకునేలా పుంగనూరు ఆస్పత్రిని అభివృద్ధి చేస్తామని రాజంపేట ఎంపీ, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి తెలిపారు. గతంలో వైద్యం కోసం బెంగళూరు, తిరుపతికి వెళ్లేవారని, ఇక మీదట పుంగనూరులోనే 100 పడకల ఆస్పత్రిలో అన్ని వైద్యసేవలు, సకల సదుపాయాలు కల్పించామన్నారు. పుంగనూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోరునీటితో ఆరోగ్య సమస్యలు వస్తున్న విషయం గుర్తించి, గండికోట రిజర్వాయర్ నుంచి వాటర్‌గ్రిడ్ ద్వారా సురక్షిత నీటి సరఫరా పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో తాగు, సాగు నీరు అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతిగుట్లపల్లె, ఆవులపల్లె రిజర్వాయర్ల పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. పుంగనూరులో నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యాలు కల్పించేందుకు అరడిగుంట వద్ద 1100 ఎకరాల్లో ప్రత్యేక ఎకనామిక్‌జోన్ ఏర్పాటు చేశామని ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

పేదలకు ఆక్సిజన్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆక్సిజన్ లాంటి వారని, ప్రపంచంలోనే ఇలాంటి ముఖ్యమంత్రి ఎవరూ ఉండరని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి స్పష్టం చేశారు. దేశంలోనే ఏ సీఎం చేయని విధంగా పేదల తలరాతలను మార్చుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు. ఒకొక్క కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహా యం అందించి, వారి అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తోడ్పాటునిస్తోందని కొనియాడారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఏపీఎంఎస్ఐడీటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం పంపిణీ

సదుం: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏనుగుల దాడుల మూలాన పంటలు నష్టపోయిన రైతులకు పరిహారాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. 124 మంది బాధిత రైతులకు రూ.12.66 లక్షల పరిహారం చెక్కులను ఆయన అందజేశారు.



నా భర్తను ఆశీర్వదించండి

- భరతన్నతో మనం కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి దుర్గ

రామకుప్పం: 'సుమారు పదేళ్లుగా కుప్పం నియోజకవర్గంలో మా కుటుంబం ప్రజలతో మమేకమైంది. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ కుప్పం అభివృద్ధికి కృషి చేస్తోంది. ఎమ్మెల్సీ భరత్‌ను మీరంతా ఆశీర్వదించండి.' అని ఆయన సతీమణి దుర్గ కోరారు. బుధవారం ఆమె రామకుప్పం మండలం పంద్యాలమడుగులో భరతన్నతో మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి పసుపు, కుంకుమ, చీర ఇచ్చి భరత్ గెలుపునకు సహకరించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన మామ విశ్రాంత ఐఏఎస్ అధికారి చంద్రమౌళి కుప్పం నియోజక వర్గ అభివృద్ధిలో ప్రాణాలు సైతం కోల్పోయారన్నారు. కుప్పం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న ఎమ్మెల్సీ భరత్ ఓ వైపు పార్టీని కాపాడుకుంటూ, మరోవైపు కుప్పం అభివృద్ధికి శ్రమిస్తున్నారన్నారు. కుప్పం పట్టణంలో స్థిరనివాసం ఉండడంతోపాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న భరత్‌ను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.


మహిళలకు పసుపు, కుంకుమ ఇస్తున్న దుర్గ, చిత్రంలో ఎమ్మెల్సీ భరత్

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో భరతన్నతో మనం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వీ బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కోకన్వీనర్ చంద్రారెడ్డి, వన్నికుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, కుప్పం ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ లలిత, జెడ్పీటీసీ మాజీ సభ్యులు ఆరేళ్ల జయప్ప, గుడుపల్లి ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచ్ శ్వేత, ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం నాయక్, నేతలు బాబురెడ్డి, శ్రీనివాసులు, రాజారెడ్డి, సుబ్రమణ్యం, లోకనాథం పాల్గొన్నారు.

సేవకు పట్టాభిషేకం

- రెండేళ్లలో ఎంతో అభివృద్ధి, సామాన్య భక్తులకు పెద్దపీట
- రెండోసారి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మోహన్ రెడ్డి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి ఆలయాభివృద్ధికి, భక్తులకు ఆలయ చైర్మన్‌గా అగరంపల్లె మోహన్‌రెడ్డికి అందించిన సేవలకు గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో ఆయనకు కాణిపాకం ఆలయ పాలకమండలి చైర్మన్‌గా రెండోసారీ అవకాశం దక్కింది. గతంలో ఆలయ చైర్మన్ పనిచేసిన సమయంలో మోహన్‌రెడ్డి కాణిపాకం ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచించారు. వెంటనే ఆలయ పునర్నిర్మాణానికి ఆలయ ఈఓతో కలసి ఎన్‌ఆర్‌ఐలు ఐకా రవి, గొట్టి శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్‌ల సహకారం కోరారు. వారు సహకరించడంతో వరసిద్ధుడి ఆలయం పునర్మించి, తన ప్రత్యేకతను చాటారు. చైర్మన్‌గా ఆయన చేసిన సేవలకు ప్రభుత్వం, దేవాదాయ శాఖ మరోసారి చైర్మన్‌గా అవకాశం కల్పించింది.

మూడంచెల విధానంలో భక్తులకు దర్శనం

కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు స్వామివారిని దర్శించుకోవడానికి మూడంచెల విధానం అమలు చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, దేశ విదేశాల నుంచి రోజు 10 వేల నుంచి 20 వేల మంది వరకు భక్తులు స్వామివారి దర్శనానికి రావడం, ఆలయం ఇరుకుగా ఉండడంతో ఈ విధానం అమలు చేశారు.

అభివృద్ధి వివరాలివీ..

- రూ.5 కోట్లతో నూతన లడ్డూ పోటు, పడితరం స్టోరు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. త్వరలో పూర్తి చేసి, ప్రారంభించనున్నారు.
- రూ.6 కోట్లతో 100 అడుగుల రహదారి ఆర్జీ నుంచి సీసీ రోడ్డు పూర్తి చేసి వాహన రాకపోకలకు అనుమతించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయింది.
- దేవస్థానం అభివృద్ధిలో భక్తుల సౌకర్యార్థం నూతన కాంప్లెక్స్ సుమారు రూ.24 కోట్లతో నిర్మించడానికి అంచనాలు తయారీ.
- నూతన బస్టాండ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.16 కోట్లతో అంచనాలు
- వినాయక సదన్ వసతి గదుల 2, 3 అంతస్తులు రూ.12 కోట్లతో పనులు చేస్తున్నారు.
- రూ.కోటితో నూతన అద్దాల మండపం దాతల సహాయంతో నిర్మించి కుంభాభిషేకం నిర్వహించారు.


రెండేళ్ల కిందట బంగారు రథాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ మోహన్‌రెడ్డి(ఫైల్)


ఆలయాభివృద్ధి మ్యాప్‌లను పరిశీలిస్తున్న ఆలయ ఈఓ, చైర్మన్(ఫైల్)

ఆలయాభివృద్ధికి మరింత కృషి చేస్తా



కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ చైర్మన్‌గా గత రెండేళ్లు ఎంతో అభివృద్ధికి కృషి చేశాను. రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్, భూగర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ఆలయ ఉభయకర్తలు, స్థానికులు ఇందుకు నాకెంతో సహకరించారు. నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి, మంత్రి రెండోసారి ఆలయ చైర్మన్‌గా అవకాశం కల్పించారు. వారికి అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం మళ్లీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను ఆలయాభివృద్ధికి మరింత కృషి చేస్తా.

\- అగరంపల్లె మోహన్‌రెడ్డి, చైర్మన్,
కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయం

పాలక మండలి సభ్యుడి ప్రమాణ స్వీకారం


కాణిపాకంలో ప్రమాణం చేస్తున్న రవీంద్రుడు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ పాలక మండలి సభ్యుడిగా రవీంద్రుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలక మండలి సభ్యుడిగా హిందూపురం నగరానికి చెందిన రవీంద్రుడిని నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఉదయం స్వామివారి అతిథి గృహంలో ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు అధ్యక్షతన ప్రమాణం స్వీకారం చేశారు. అనంతరం నూతన పాలక మండలి సభ్యుడిని ఆలయాధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎస్వీ కృష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మీదేవి.. దీవించు తల్లీ

- కరెన్సీనోట్లతో బోయకొండ గంగమ్మకు ముస్తాబు
- విశేష పూజలందుకున్న గంగమ్మ
- మొక్కులు చెల్లించిన భక్తులు

చౌడేపల్లె: మండలంలోని బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగోరోజైన బుధవారం అమ్మవారు ధనలక్ష్మీదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఉదయం ఉత్సవమూర్తులకు అర్చకులు అభిషేక పూజలు చేశారు. అనంతరం పట్టు పీతాంబరాలు, సుగంధ భరిత పుష్పాలు, విశేషాభరణాలు, కొత్త కరెన్సీనోట్లతో ధనలక్ష్మీదేవిగా అలంకరించి, పూజలు చేశారు. వేద పండితులు గోవర్ధన శర్మ, గంగిరెడ్డి, తదితర అర్చక బృందం ఆధ్వర్యంలో ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మూర్తి వద్ద ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజరెడ్డి, ఈఓ చంద్రమౌళితోపాటు ఉభయకర్తలతో అమ్మవారికి ప్రత్యేక హోమ పూజలు చేశారు. ఉభయకర్తలకు ఆలయాధికారులు స్వాగతించి, తీర్థప్రసాదాలను అందజేశారు.


ధనలక్ష్మీదేవి అలంకారంలో బోయకొండ గంగమ్మ

నేడు శాకాంబరిదేవి అలంకారంలో అమ్మవారు

దసరా ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజైన గురువారం బోయకొండ గంగమ్మకు శాకాంబరిదేవి అలంకారం చేయనున్నట్లు ఈఓ చంద్రమౌళి తెలిపారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

చిత్తూరు కలెక్టరేట్ : ఓపెన్ స్కూల్ అడ్మిషన్‌లకు అపరాధ రుసుం లేకుండా ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగించారని డీఈఓ విజయేంద్రరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023–24 విద్యాసంవత్సరంలో పది, ఇంటర్మీడియట్ చదివేందుకు అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జిల్లాలోని ఆపస్ దూరవిద్యాకేంద్రాల్లో నియమ నిబంధనల ప్రకారం ప్రతి నెలా తప్పనిసరిగా తరగతులు నిర్వహించాలన్నారు. తరగతులు నిర్వహించకపోతే శాఖాపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. విద్యార్థుల నుంచి నిబంధనల మేరకు ఫీజులు వసూలు చేయాలని తెలిపారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవన్నారు. ఇతర వివరాలకు డీఈఓ కార్యాలయంలోని ఓపెన్ స్కూల్ జిల్లా కేంద్రంలో సంప్రదించాలని డీఈఓ తెలిపారు.

'అమృతం' కాదు!

- గుర్తింపు లేని పారా మెడికల్ కళాశాలలో తనిఖీలు
- అనుమతులు లేకనే కళాశాల నిర్వహణ

నగరి : పట్టణంలోని నాగలాపురం రోడ్డులో నిర్వహిస్తున్న ప్రభుత్వ గుర్తింపు, అనుమతి లేని అమృతం పారామెడికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో జిల్లా వైద్య శాఖాధికారులు బుధవారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కళాశాలకు అనుమతులు కానీ, ప్రభుత్వ గుర్తింపు కానీ లేదని వైద్యశాఖాధికారులు తేల్చారు. వివరాల్లోకి వెళితే.. నాగలాపురం రోడ్డులో నడుపుతున్న అమృతం పారామెడికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో అడ్మిషన్ల కోసం కళాశాల ప్రచారాలు ఊపందుకున్నాయి. ఈ విషయమై జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై స్పందించిన జిల్లా వైద్యాధికారులు ఆ కళాశాలలో తనిఖీకి ఆదేశించారు. దీంతో డీఐఓ రవిరాజు నేపథ్యంలో తనిఖీ బృందం బుధవారం కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసింది. కళాశాల రికార్డులు, విద్యార్థులకు అందించే కోర్సులపై క్షుణ్ణంగా పరిశీలన చేశారు. విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేసిన ఫీజులపై ఆరా తీశారు. అనంతరం డాక్టర్ రవిరాజు విలేకరులతో మాట్లాడుతూ పారామెడికల్ కళాశాలకు రాష్ట్రస్థాయి అధికారుల నుంచి గానీ, జిల్లా వైద్యాధికారి నుంచి గానీ ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రైవేటు ఆర్గనైజేషన్ తరఫున వీరు ఇన్‌స్టిట్యూట్ నిర్వహిస్తున్నారన్నారు. ఒక్కో విద్యార్థి వద్ద నుంచి రూ.20 వేలు చొప్పున ఫీజులు వసూలు చేశారన్నారు. డీఎంఎల్‌టీ, డీఎన్ఎ, డీపీఎ, డీహెచ్ఎస్ఎం, డీఓ టీటీ, ఈసీజీ, ఎక్స్‌రే, డిప్లమా ఇన్ ఆప్టోమెట్రీ తదితర కోర్సులు నడుపుతున్నారని చెప్పారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో విద్యార్థులకు ట్రైనింగ్ కూడా ప్రైవేటు ఆస్పత్రుల్లో ఇస్తున్నారన్నారు. ఈ కళాశాల వారు విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్లు ఉపయోగపడవన్నారు. ఇలాంటి ఇన్‌స్టిట్యూట్‌లో చేరే విద్యార్థుల వివరాలను పూర్తిగా ఆరా తీసి చేరాలన్నారు. తనిఖీలో కనుగొన్న అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలో డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ డెమో జయరామ్ పాల్గొన్నారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

మిలిటరీ స్కూళ్లల్లో ప్రవేశాలకు 25న ఆఖరు

తిరుపతి ఎడ్యుకేషన్ : రాష్ట్రీయ మిలిటరీ స్కూళ్లల్లో 2024–25వ విద్యా సంవత్సరంలో 6వ తరగతి(బాలబాలికలు), 9వ తరగతి(బాలురు మాత్రమే)లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 25వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఆ మేరకు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 86888 88802, 93999 76999 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

కారు దోపిడీ కేసులో ముగ్గురికి జైలు

తవణంపల్లె: కారు దోపిడీ కేసులో ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి రెండేళ్ల జైలుశిక్ష , రూ.వెయ్యి జరిమానా విధిస్తూ చిత్తూరు రెండో అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారని తవణంపల్లె ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మండలంలోని దిగువమత్యం సమీపంలోని బ్రిడ్జి వద్ద 2019 ఫిబ్రవరి 20వ తేదీ అర్ధరాత్రి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రూరల్, అనెకాల్ తాలూకా, నిసార్గ లేఅవుట్‌కు చెందిన పాల్‌రాజ్ ఆంథోని ఆల్బర్ట్, తవణంపల్లె మండలం జెట్టిపల్లెకు చెందిన గల్లా రామచంద్ర, అనంతపురం జిల్లా కదిరి కమ్మవారిపల్లెకు చెందిన ఇ.వినోద్(25) కారు దోపిడీకి పాల్పడ్డారు. దీనిపై తవణంపల్లె పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను అప్పట్లో అరెస్టు చేసి, కోర్టుకు హాజరుపరిచారు. చిత్తూరు రెండో అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఈ కేసును విచారించి నేరారోపణ రుజువు కావడంతో నిందితులు ముగ్గురికి ఒక్కొక్కరికి రెండేళ్ల జైలుశిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసు దర్యాప్తు చేసిన చిత్తూరు రూరల్ సీఐ రవిశంకర్‌రెడ్డి, తవణంపల్లె ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి అభినందించారు.


కారుదోపిడీ కేసులో ముద్దాయిలు

CHITTOOR MUNICIPAL CORPORATION
Roc No:1694/2019/E1 Dated: 18.10.2023

E-procurement Short Tender Notice

Tenders are invited from eligible contractors for 01 works under General funds **1.45 Lakhs** through e-procurement by under signed.

SL. No.	Bid down loading starting date and Time	Last date & time for receipt of Bids
1	19.10.2023 @ 04.00 P.M	25.10.2023 @ 4.00 PM

Further details contact at 9849907886 during the office hours on all working days.

Sd/- **Dr. J.Aruna**, Commissioner, Chittoor Municipal Corporation.